# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-07-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-07-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-07-26 | 2023-07-27 | 2023-07-28 | 2023-07-29 | 2023-07-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 8.0 | 5.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.8 | 29.9 | 30.6 | 33.5 | 34.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.5 | 23.2 | 23.1 | 23.8 | 25.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 80 | 78 | 75 | 72 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 78 | 73 | 68 | 65 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 7 | 5 | 8 | 11 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 250 | 290 | 290 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 4 | 5 | 5 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి ఒక మోస్తరు వర్ష అసూచన ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 29-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేసవి వేరుశనగ విత్తి ప్రస్తుతం కోతలు చేపడుతున్న రైతులు వర్ష సూచన ఉన్నందున సరైన సమయంలో కోతలు చేపట్టి కళ్ళాలపై కాయ తడవకుండా జాగ్రత్త వహించాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ఈ నెలాఖరు వరకు వేరుశనగ విత్తుకోలేని రైతులు ప్రత్యామ్నాయ పంటలయిన సజ్జ, కంది, ఆముదము, అనప వంటి పంటలు మేలైన రకాలను ఎన్నుకుని విత్తనశుద్ధి చేసి విత్తుకొనవచ్చును.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం పిలక దశలో వున్న వరిలో ఆకుముడత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగ కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. / లీటరు నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు జూలై చివరి వరకు విత్తుకొనవచ్చును. రైతులు తప్పనిసరిగా రాక్సిల్ 1 గ్రా./కిలో విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేలా చూడాలి. రక్షక |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |